క్లుప్తంగా

ఆటవిడుపులో విద్యార్థులు



మద్నూర్‌లో ఆడుకుంటున్న విద్యార్థులు

మద్నూర్(జుక్కల్): వేసవి సెలవుల్లో విద్యార్థులు ఆటలు ఆడటంలో మునిగిపోయారు. గత పది రోజులుగా వాతావరణం పూర్తిగా చల్లబడటంతో పిల్లలు క్రికెట్, కబడ్డీ, గోళీలతో ఆటుకుంటు బిజీబిజీగా మారారు. వేసవి ఎండలు లేకపోవడంతో పొద్దంతా విద్యార్థులు ఆటలాడుతు కనబడుతున్నారు. బుధవారం మద్నూర్‌లో పిల్లలు గోళీలు ఆడుతున్న దృశ్యాన్ని 'సాక్షి' క్లిక్ మనిపించింది.

సామర్థ్యాలకు అనుగుణంగా విద్యాబోధన



మాట్లాడుతున్న సిద్దెంకి యాదగిరి

కామారెడ్డి టౌన్ : సామర్థ్యాలకు అనుగుణంగా విద్యాబోధన చేయాలని విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ సిద్దెంకి యాదగిరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న భాష ఉపాధ్యాయుల శిక్షణ కార్యాక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు భాషాలో అభ్యసన ఫలితాలు సాధించడం లక్ష్యంగా విద్యాబోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌పీలు జ్యోతి, జంగం శ్రీశైలం, రూప్ సింగ్, కదారి రవికుమార్, దిగంబర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో ఆలయ అభివృద్ధి



మాట్లాడుతున్న నాయకులు

దోమకొండ: మండల కేంద్రంలోని సమాధి గడ్డ కాలనీలో భూ లక్ష్మి, మహాలక్ష్మి ఆలయం రేకుల షెడ్డు నిర్మాణం పనులను బీజేపీ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, నాయకులు, వివిధ కుల సంఘం సభ్యులు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోని సమాధి గడ్డ కాలనీలో భూలక్ష్మి, మహాలక్ష్మి ఆలయం రేకుల షెడ్డు నిర్మాణం కోసం రూ. 3 లక్షలను అందజేస్తానని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నిధులు అందజేయడంతో పనులు ప్రారంభించామని తెలిపారు. ఆలయం అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డికి ఆయా కులసంఘ నాయకులు సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు పున్న లక్ష్మణ్, పున్న రాములు, భూపాల్ లక్ష్మణ్, పెద్దిరెడ్డి నారాయణ, రవీందర్ రెడ్డి, కొండ అంజయ్య, కొండ శ్రీనివాస్, కొండ లక్ష్మీనారాయణ,తిప్పాపురం రవి, గాలయ్య, తదితరులు పాల్గొన్నారు .

భట్రాజు సంఘం జిల్లా అధ్యక్షురాలికి సన్మానం



కామారెడ్డి అర్బన్: సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు భట్రాజు సంఘం జిల్లా అధ్యక్షురాలు పద్మజాను భట్రాజు సంఘం రాష్ట్ర కమిటీ అభినందించింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పద్మజాను సన్మానించడంపై జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పదోన్నతి పొందిన ఏఎస్సైకి..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులను నిర్వహిస్తు ఎస్సైగా పదోన్నతి పొందిన ఉమేష్‌ను బుధవారం స్థానిక ఎస్సై మల్లారెడ్డి, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఏఎస్సైగా ఉమేష్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా చీనూర్ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు శాలువా, పూలమాలలతో సన్మానించారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

నిజాంసాగర్(జుక్కల్): ధాన్యం కొనుగోళ్లను రెండు, మూడు రోజుల్లో పూర్తి చేయాలని మహమ్మద్ నగర్ తహసీల్దార్ సవాయిసింగ్ కేంద్రం నిర్వహకులకు సూచించారు. బుధవారం మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామ కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. గున్కుల్ సొసైటీ సీఈవో రాములు సేట్, కేంద్రం నిర్వహకులు రాజేందర్, రాజు, రైతులుఉన్నారు.

శిథిలావస్థలో ఓవర్ హెడ్ ట్యాంకు

- పిల్లర్లకు పూర్తిగా పగుళ్లు
- తేలిన ఇనుప చువ్వలు
- బీబీపేటలో నీళ్లు నింపాలంటే జంకుతున్న సిబ్బంది
- భయాందోళనలో కాలనీ వాసులు

బీబీపేట: మండల కేంద్రంలోని బుర్జు దగ్గర ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు పూర్తిగా శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో అక్కడున్న కాలనీ వాసులు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. గ్రామీణ తాగు నీటి సరఫరా పథకంలో భాగంగా 1976 లో అంటే 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించారు. పాతది కావడంతో నాలుగు పిల్లర్లకు పగుళ్లు ఏర్పడ్డాయి. ప్రమాదం జరగక ముందే వాటికి ట్యాంకును కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు స్పందించి తొలగిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని గ్రామస్తులు కోరుతున్నారు.

భయం భయంగానే నీళ్ల నింపడం..

శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకులోకి నీళ్లు నింపాలంటే అటు సిబ్బంది ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ ట్యాంకు 1976లో 90 వేల లీటర్ల కెపాసిటీతో నిర్మించారు. ట్యాంకులో నీళ్లు నింపినపుడు సుమారు 500 ఇళ్లకు తాగునీటిని అందించేది. ప్రస్తుతం ట్యాంకు శిథిలావస్థకు చేరడంతో వాటర్ మెన్‌లు సైతం నీళ్లను అటు నింపడం, ఇటు వదలడం లాంటిది మాత్రమే చేస్తున్నారు. ట్యాంకులో సుమారు 20 శాతం మాత్రమే స్టోరేజీ చేస్తు ఇళ్లలోకి వదులుతున్నారు. ట్యాంకును శుభ్రం చేయాలంటే సైతం సిబ్బంది జంకుతున్నారు. గతేడాదిలో జిల్లా అధికారులు శిథిలావస్థకు చేరిందని దానిని కూల్చివేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ అమలు కాలేదు.





పెచ్చులూడుతున్న ట్యాంకు పిల్లర్లు, తేలిన ఇనుప చువ్వలు

అధికారుల అనుమతి కోరాం



గతంలో ట్యాంకును కూల్చి వేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేసిన మాట వాస్తవమే. ట్యాంకును కూల్చి వేసి అక్కడ మరొక్క ట్యాంకు నిర్మాణం చేపడితే తప్ప తాగు నీటి సమస్య ఉండదు. ఒకవేళ ట్యాంకును కూల్చివేస్తే 500 ఇళ్లకు తాగునీటి ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంది. ఇప్పటికీ కూడా కూల్చివేయదానికి సంబంధిత అధికారులు ఆదేశిస్తే తప్పకుండా కూల్చివేస్తాం.

– రమేశ్, పంచాయతీ కార్యదర్శి, బీబీపేట

జీలుగ విత్తనాలు పంపిణీ



బిచ్కుందలో పంపిణీ చేస్తున్న చైర్మన్ బాలాజీ

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలో బుధవారం బిచ్కుంద సొసైటీ చైర్మన్ నాల్చర్ బాలాజీ రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 30 కేజీల విత్తనాల బ్యాగు ధర రూ.2,137, అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీపీటీ 5204 రకం వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 25 కేజీల బస్తాను రూ.1,137 విక్రయిస్తున్నామన్నారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదవ్‌రావు, ఏఈవో శ్రీలేఖ, సంఘం సీఈవో శ్రావణ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

కామారెడ్డి రూరల్:కామారెడ్డి మండలంలోని గర్గుల్, చిన్నమల్లారెడ్డిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జీలుగ బస్తాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి పవన్ తెలిపారు. జీలుగ బస్తాలు 466, పెద్ద జనుము 250 బస్తాలు అందుబాటులో ఉన్నాయని గురువారం నుంచి రైతులకు పంపిణీ చేస్తామన్నారు. జీలుగ ధర 30 కేజీ బస్తా రూ. 2137., పెద్ద జనుము 40 కేజీల బస్తా రూ. 2510 ఉందన్నారు.

దోమకొండ : ప్రభుత్వం సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలు సరఫరా చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మణిదీపిక బుధవారం తెలిపారు. మండలంలోని దోమకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 30 క్వింటాళ్ల జీలుగ 30 క్వింటాళ్ల జనుము విత్తనాలు, అదేవిధంగా ముత్యంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 30 క్వింటాళ్ల జీలుగ, 20 క్వింటాళ్ల జనుము విత్తనాలు 50% శాతం సబ్సిడీపై వచ్చాయని పేర్కొన్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో గురువారం జీలుగ విత్తనాలను పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి నర్సింలు తెలిపారు. విండో పరిధిలో 220 సంచులు అందుబాటులో ఉన్నాయనిపేర్కొన్నారు.

జీలుగ విత్తనాల కోసం రైతుల బారులు..



రామారెడ్డిలో బారులు తీరిన రైతులు

రామారెడ్డి : రామారెడ్డి మండల కేంద్రంలో జీలుగ విత్తనాల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద బారులు తీరారు. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోలేదని రైతులు మండిపడ్డారు.

నస్రుల్లాబాద్‌లో తిరంగా ర్యాలీ



తిరంగా ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ): దేశ సైనికులకు సంఘీభావంగా, ఆపరేషన్ సిందూర్ విజయమంతమైన సందర్భంగా మండలకేంద్రంలో బుధవారం ప్రజలు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు మాట్లాడారు. ఆర్మీలో సేవ చేస్తున్న జవాన్లను పూలమాల వేసి, శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జవాన్‌లు ఎస్.సతీష్, షరీఫ్, సంజీవ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయినాల లింగం, వివిధ పార్టీ కార్యకర్తలు మేకల రాములు, కంది మల్లేష్, శ్రీనివాస్, పెర్క రాములు, కృష్ణ ,గ్రామ యువకులు, నాయకులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ సక్రమంగా చేయాలి



పిట్లంలో మాట్లాడుతున్న రాజు నరేందర్ గౌడ్

పిట్లం/మద్నూర్(జుక్కల్): ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఒకేసారి మూడు నెలల రేషన్ కోటాను పంపిణీ చేస్తామని తహసీల్దార్లు రాజు నరేందర్ గౌడ్, శివరామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పిట్లం, మద్నూర్ తహసీల్దార్ కార్యాలయాల్లో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. తహసీల్దార్లు మాట్లాడుతూ జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని రేషన్ డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, రేషన్ డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి



బాన్సువాడలో మాట్లాడుతున్న నాయకులు

బాన్సువాడ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బాల్‌రాజ్ అన్నారు. బుధవారం ఆయన బాన్సువాడలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేయాలన్నారు. పాఠశాలల్లోని మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని సూచించారు. తరగతి గదులు, కంప్యూటర్ గదులను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో టీఎస్పీ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, విద్యార్థి సంఘాల నాయకులు రమేష్, సాయి, లక్ష్మణ్, విఠల్, అరవింద్ తదితరులున్నారు.

మెట్ట ప్రాంతాల్లో ముందస్తు సాగు..



సంగోజీపేట్‌లో మొక్కజొన్న విత్తుతున్న రైతులు

బాన్సువాడ రూరల్: అల్పపీడన ద్రోణుల ప్రభావంతో వారంరోజులుగా కురుస్తున్న వర్షాలతో మెట్టప్రాంతాల్లో ఆరుతడి పంటల ముందస్తు సాగుకు రైతులు సిద్ధమయ్యారు. ఇప్పటికే సిద్ధం చేసి ఉంచిన భూముల్లో మొక్కజొన్న విత్తే పనులు ప్రారంభించారు. ఈసారి నైరుతి రుతుపవనాలు ముందస్తుగా రానున్నాయనే విస్తృత ప్రచారంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నయయ్యారు. సాగునీటి సౌకర్యం పెద్దగా లేకపోవడంతో మండలంలోని హన్మాజీపేట్, సంగోజీపేట్, కోనాపూర్, కాద్లాపూర్ తదితర గ్రామాల్లో వర్షాధారంగా ఆరుతడి పంటలే ఎక్కువగా సాగుచేస్తారు.

వానాకాలం పంటలకు సిద్ధమవుతున్న రైతులు

మద్నూర్(జుక్కల్): వానకాలం సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో మండలంలోని రైతులు ముందుగానే సాగుకు సమాయత్తం అవుతున్నారు. రైతులు తమ చేలల్లోని కట్టెలను తొలగించి శుభ్రం చేసుకుంటున్నారు. మరికొందరు రైతులు చెరువుమట్టి, పశువులు, కోడి ఎరువులను చేలకు తరలిస్తున్నారు. వేసవిలోతు దుక్కులు దున్నడంతో పంట దిగుబడులు పెరుగుతాయని రైతులు ఆశిస్తున్నారు. చెరువుల్లోని నల్ల మట్టిని సైతం పొలాలకు తరలించారు.



చెత్త కుప్పలను కాల్చివేస్తున్న రైతు

అంబేడ్కర్ ఆశయాలను నెరవేర్చాలి

- వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- కోనాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పోచారం

బాన్సువాడ రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్. బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన దళిత నాయకులు, అంబేడ్కర్ యువజనసంఘం ప్రతినిధులతో కలిసి బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మనందరి మతగ్రంథాలు ఎంత ప్రాముఖ్యమో భారత రాజ్యాంగం అంతే ప్రాముఖ్యత కల్గిన గ్రంథం అన్నారు. ప్రజలందరికి రాజ్యాంగపరంగా సమాన హక్కులు కల్పించడంలో అంబేడ్కర్ కృషి ఉందన్నారు. అనంతరం గ్రామస్తులు, దళితనాయకులు పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించి అంబేడ్కర్ మెమోంటోను బహుకరించారు. ఈకార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్, నెరై నర్సింలు, ప్రశాంత్, బంగారు మైసయ్య, మన్నె సాయిలు, రాజేశ్వర్‌గౌడ్, సంగ్రాం నాయక్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలి

ప్రభుత్వ నిబంధనల ప్రకారం, హౌజింగ్ అధికారులు ఇచ్చిన కొలతలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కోనాపూర్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేస్తుందన్నారు.కార్యక్రమంలో డీఈ గోపాల్, ఏఈ హన్మంత్‌రావు, బోర్లం సొసైటీ చైర్మన్ సంగ్రాం నాయక్, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుపై హర్షం



మోతెలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

లింగంపేట(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి నియోజక వర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు కావడంతో మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటాలకు బుధవారం నాయకులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ మాట్లాడుతూ మండలంలోని మోతె శివారులో 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించినట్లు తెలిపారు. నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

తాడ్వాయి/ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ మంజూరు కావడం గొప్ప విషయమని ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గైని శివాజీ, అధికార ప్రతినిధి షౌకత్‌అలీ అన్నారు. వారు తాడ్వాయిలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు రూ.200 కోట్ల నిధులు మంజూరు కావడంలో ఎమ్మెల్యే కృషి ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్ అన్నారు. దీంతో పాటు 70 కోట్లతో ఎల్లారెడ్డిలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రం నిర్మాణం జరగడం కూడా అభినందనీయమన్నారు.

మహిళల స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ తోడ్పాటు



శిక్షణ ధ్రువపత్రాలతో మహిళలు

కామారెడ్డి అర్బన్: మహిళల స్వయం ఉపాధి, ఆర్థికాభివృద్ధి కోసం కుట్టు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామ స్వరాజ్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పప్పుల సుధాకర్, సలేంద్రకుమార్‌లు అన్నారు. గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ఆయా మండలాల్లో నిర్వహించిన ఉచిత కుట్టుశిక్షణ పొందిన మహిళలకు బుధవారం స్థానిక రోటరీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పి.మాధవి, సమన్వయకర్త వెంకటలక్ష్మి, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది శిరీష, శారద, ప్రతినిధులు సరోజ, సైదిరెడ్డి, సంధ్య, ధనలక్ష్మి, రాములమ్మ, సుజాత, రవికుమార్ తదితరులున్నారు.

శానిటరీ ప్యాడ్ల పంపిణీ



శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేస్తున్న ప్రమీల

కామారెడ్డి అర్బన్: మహిళలు నెలసరి సమయంలో శుభ్రత పాటించాలని జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల అన్నారు. బుధవారం స్థానిక విద్యానగర్‌లోని రోటరీ ఆడిటోరియంలో జల్ జీవన్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 'మహిళల నెలసరి రుతు పరిశుభ్రత దినోత్సవం' నిర్వహించి యూనిచామ్, సీఎస్ఆర్ సహకారంతో ఉచితంగా మహిళలు, కిశోరబాలికలకు శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు రవికుమార్, సమన్వయకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్ నేతల డిమాండ్ సిగ్గుచేటు




మాట్లాడుతున్న నాయకులు

భిక్కనూరు: డబుల్‌బెడ్‌రూంలను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేయడం సిగ్గుచేటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, గ్రంథాలయసంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలోనే డబుల్‌బెడ్‌రూంలు నిర్మించి లబ్దిదారులకు కేటాయించకుండా కాలయాపన చేశారని విమర్శించారు.

ఆధ్యాత్మికం


ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని తాండూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ఊరేగించారు. ఈసందర్భంగా అమ్మవారి విగ్రహానికి మహిళలు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతులు ఇచ్చారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రమౌళేశ్వర స్వామి...



హోమం చేస్తున్న భక్తులు

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో చంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు విగ్రహాలకు జలావరణ పూజ, గణపతిహోమం, విగ్రహాలకు స్వాగతం పలికారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు.

సంక్షిప్తం

వర్షాలకు పాక్షికంగా కూలిన ఇళ్లు

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామంలో మంగళవారం కురిసిన వర్షాలకు పెంకుటిళ్లు పాక్షికంగా కూలాయి. విషయం తెలిసిన తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో విచారణ చేపట్టారు. గ్రామానికి చెంది అవుసుల గంగామణి,వడ్ల కవిత,కటారి సంధ్యారాణిలకు చెందిన ఇళ్లు పాక్షికంగా కూలాయన్నారు. బాధితులకు నష్ట పరిహారం అందేలా చేస్తామన్నారు.

యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

కామారెడ్డి టౌన్: పదోతరగతి, ఇంటర్‌లో ప్రతిభ చాటిన యాదవ, గొల్ల, కుర్మ విద్యార్థులకు యాదవ ఎంప్లాయిస్ సొసైటీ(వైఈఎస్) ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడు సాయన్నయాదవ్ బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరంలో 80శాతానికి పైగా మార్కులు వచ్చిన విద్యార్థులు 9505200165, 9441046994 నంబర్‌లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

రైతులను నట్టేటా ముంచిన ప్రభుత్వం

రామారెడ్డి(ఎల్లారెడ్డి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేటా ముంచిందని మాజీ ఎంపీపీ దశరథ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం రామారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రామారెడ్డి మండలంలో 17వేల ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందన్నారు. కాని రామారెడ్డి మండలానికి కాంగ్రెస్ ప్రభుత్వం 200 సంచుల జీలుగ విత్తనాల బ్యాగులను అందించడం జరిగిందన్నారు. అలాగే పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు. మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు ఉన్నారు.

నేడు ఇందిరమ్మ మోడల్ భవనం ప్రారంభం

బీబీపేట : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మోడల్ భవనాన్ని మండల కేంద్రంలో గురువారం ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుతారి రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

బోర్లంక్యాంపులో ఇంటింటా జ్వరసర్వే



బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లంక్యాంపు తండాలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది బుధవారం ఇంటింటా జ్వర సర్వే చేపట్టారు. అనారోగ్యానికి గురైన వారికి కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల నేపథ్యంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచిచల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌యం యశోద, అనురాధ, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.